01ATP19_01ATP19.qxd 19-08-2026 PM 10:32 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 20 ఆగస్టు 2026 పేజీలు : 04

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సిడబ్ల్యూసి నిర్ణయం

- ఇప్పుడున్న సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ - సిడబ్ల్యుసి సమావేశానికి హాజరైన రఘువీరారెడ్డి

సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

ఢిల్లీలో బుధవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశానికి మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు సమస్యలు చర్చించి రాబోయే కాలంలో కాంగ్రెస్ చేపట్టాల్సిన ఉద్యమాలపై దిశ నిర్దేశం చేశారు. భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న డైలీమిటేషన్ బిల్లును వ్యతిరేకించాలని, ప్రస్తుతం ఉన్న లోక్సభ సభ్యుల సీట్లు 543ని కొనసాగించాలని అందులోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానిస్తూ ఇండియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సిడబ్ల్యూసీ సమావేశంలో కొన్ని విషయాలను చర్చించారు. వందేమాతరం గీతాలాపన వివాదంపై కూడా సీట బీసీ సమావేశంలో చర్చించారు.. 1937లో సిడబ్ల్యూ సిఆమోదించిన తీర్మానాన్నే పునరుద్ఘాటించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఛాత్రోంకి గూంజ్ కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని, యువత, విద్యార్థుల సమస్యలపై పోరాటం కొనసాగించాలని, నిరుద్యోగ యువతీయువకుల సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలి అని, అయోధ్య విరాళాలపై పోరాటం చేయాలని సిడబ్ల్యూసి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

అనంతపురం జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా - ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

నిరసన వ్యక్తం చేస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూఆకాశం వైపు చూస్తే మబ్బులు లేవు... నేల వైపు చూస్తే పంటలు ఎండిపోతున్నాయి. బ్యాంకు వైపు చూస్తే అప్పుల బాధలు వెంటాడుతున్నాయి. కరువుతో అల్లాడుతున్న అనంత జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అందుకే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున కలెక్టరేట్ సాక్షిగా గళమెత్తుతున్నాం. మనల్ని పాలించే ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కళ్లు ఉన్నాయా? అసలు మనసు ఉందా? ఉంటే, వర్షాలేక పొలాల్లో ఎండిపోతున్న పంటలు, అప్పుల బాధతో కుమిలిపోతున్న అనంతపురం రైతుల కన్నీళ్లు ఎందుకు కనిపించడం లేదు ? పండించే రైతును పస్తులు ఉంచి, ఈ పాలకులు ఎవరి కోసం పాలన సాగిస్తున్నారని విరుచుకుపడ్డారు..ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటినా జిల్లాలో ఆశించిన మేర వర్షాలు కురవక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. గత 70 రోజులుగా వర్షం చుక్క కూడా పడకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావం కారణంగా జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వేరుశనగ పంటలు ఎండిపోయి, రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. వర్షాలు పడతాయనే ఆశతో ముందుగానే ఎరువులు, విత్తనాల కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు అప్పుల పాలయ్యారని తెలిపారు. తీవ్రమైన ఎండలతో కాలువలు, చెరువులు, బోరుబావులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోయాయని, అనేక గ్రామాల్లో సాగునీటితో పాటు కనీసం తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. పశువులకు తాగునీరు, పశుగ్రాసం, దాణా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50,000 , ఉద్యానవన పంటలకు ఎకరాకు లక్ష పరిహారం అందించాలన్నారు. ఎండిపోతున్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ తక్షణమే విడుదల చేయాలని, గ్రామాల్లో పశువుల కోసం ఉచితంగా పశుగ్రాసం, తాగునీటి సదుపాయం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో సాగు కలిసిరాక, అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు రూ.2 లక్షలలోపు బ్యాంకు రుణం ఉన్న ప్రతి ఒక్కరికీ తక్షణమే రుణమాఫీ వర్తింపజేయాలని మల్లికార్జున డిమాండ్ చేశారు.

అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులు మౌనం విచారకరం:

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, రైతుల అవస్థలపై కనీసం ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం విచారకరమని మండిపడ్డారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని శాసనసభలో కానీ, బయట కానీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ప్రజాప్రతినిధుల నిరసనకర వైఖరికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని, ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అత్యవసర సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం పరిస్థితి తీవ్రతను గుర్తించి ఆలస్యం చేయకుండా రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని మల్లికార్జున కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రామకృష్ణ, టి నారాయణస్వామి, బండి రామకృష్ణ, రమేష్, సనప రామకృష్ణ, చలపతి, రాము, శివ, కుళ్లాయప్ప, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అదమరిస్తే అంతే సంగతులు..!

- అధ్వానంగా మారిన గ్రామీణ రహదారులు... - పల్లె రహదారులపై పట్టించుకోని ప్రజాప్రతినిధులు...

గతంలో సుబ్బారావు పేట గ్రామ సమీపాన రోడ్డుపై ఉన్న గుంత

ప్రస్తుతం సుబ్బారావు పేట గ్రామ సమీపాన రోడ్డుపై వేసిన మట్టి కుప్పలు

ధర్మవరం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త

పట్టణాలకు పల్లెలు పట్టుకొమ్మలు.. ఆ పట్టుకొమ్మలు రహదారులు ప్రమాదకరంగా మారాయి. పరిమితికి మించి వాహన రాకపోకలు కొనసాగించడంతో తార్ రహదారులు చిత్రమయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు పడడంతో వాహన చోధకులు అదమరచి డ్రైవింగ్ చేస్తే అంతే సంగతులు అన్న చందంగా గ్రామీణ రహదారులు దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. రోడ్లు బాగు చేయించాలని ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధుల వద్ద మొరపెట్టుకున్న.. మా బాధను ఆలకించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరంనియోజకవర్గంలోని ధర్మవరం పట్టణం నుంచి తుమ్మల రోడ్డు మార్గం గుండా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారి కంకర తేలి... మయంగా మారింది. మల్లెని పల్లి వద్ద ప్రమాదకరంగా రోడ్డుపై లోతైన గుంతలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సుబ్బారావు పేట గ్రామ సమీపన అప్రా చెరువు గ్రామ సమీపన అమ్మవారి ఆలయం వద్ద రోడ్డుపై పెద్ద అగాధమే ఏర్పడింది. మట్టి మాఫియా యాజమాన్లు నిరంతరం టిప్పర్లు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉండటంతో ఆ గుంతను పూడ్చడానికి మట్టి కుప్పలు వేశారు. వేసిన మట్టి కుప్పలను చదును చేయకుండా అలాగే వదిలేశారు. ఈ నేపథ్యంలో రహదారి లో వెళ్లే సుమారు 10 గ్రామాల ద్విచక్ర వాహన శోధకులు, కారు యజమానులు, ఆటోలు తీవ్ర ఇబ్బందుల మధ్య ఆ పరిసర ప్రాంతంలో ప్రయాణం కొనసాగించాల్సినటువంటి దౌర్భాగ్య దుస్థితి నెలకొందని వాహన శోధకులు వాపోతున్నారు. అధిక లోడుతో వాహనాలు ఈ దారిన వెళ్లడం వల్ల ఆర్ రహదారుల దెబ్బతింటున్నాయని

మిగతా 4లో....

వ్యవసాయ, అనుబంధ శాఖలపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష

వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన జాయింట్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో ప్రైమరీ సెక్టార్ పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈపంట డిజిటల్ క్రాప్ సర్వే 68 శాతంపైగా పూర్తి కాగా, పూర్తిగా చేపట్టాలన్నారు. జిల్లాలో 502 గ్రామాల పరిధిలో 48,900 ఎకరాల్లో హాఫ్ మూన్ మోడల్ లో పంటల సాగు చేయాల్సి ఉండగా, ఇందులో పురోగతి తక్కువగా ఉందని, మరింత పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీలో రైతుల రిజిస్ట్రేషన్ మరింత చేపట్టాలన్నారు. హార్టికల్చర్ పంటల పరిధిలో ఈ క్రాప్ బుకింగ్ వచ్చే నెల 15వ తేదీలోపు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి డిసిఓ పరిధిలో పిఏసిఎస్ లో ఒకటి పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టాలని, ఇందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కెసిసి కార్డులు ఉన్న మస్త్యకారులకు బ్యాంకులలో రుణాలు ఇవ్వడం లేదని, రుణాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంకి సూచించారు. ఇందులోభాగంగా ఈ ఖరీఫ్ లో మైనస్ 36 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం జరిగిందని, జిల్లాలో సాధారణ పంటల సాగు విస్తీర్ణం 3,43,394 హెక్టార్లకు గాను, 1,87,598 హెక్టార్లలో అనగా 55 శాతం మాత్రమే పంటల సాగు చేయడం జరిగిందని, వేరుశెనగ 30 శాతం మాత్రమే సాగు కాగా, కంది 116 శాతం సాగు కావడం జరిగిందని, ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఐడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, సిరికల్చర్, ఎపిఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మార్కెట్డ్, మార్కెటింగ్, డ్వామా, తదితర శాఖల పరిధిలో ఆయా కార్యక్రమాల ప్రగతి గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్కెట్డ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం డా.నవీన్, కెవికె శాస్త్రవేత్త మల్లీశ్వరి, జిల్లా సెరికల్చర్ అధికారి మెహతాజి సుల్తాన్, జిల్లా ఫిషరీస్ అధికారి విజయకృష్ణ, మార్కెటింగ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులపై ఎల్‌నినో ప్రభావం

- వర్షాలు రాకపోవడంతో సరిగా మొలకెత్తని పత్తి - పత్తి పంటను తీసివేస్తున్న యాడికి ప్రాంత రైతులు

యాడికి మండలం వీ. కొట్టాలపల్లి గ్రామంలో సరిగా మొలకెత్తని పత్తి పంటను ట్రాక్టర్లతో భూమి నుంచి తీసి వేస్తున్న రైతులు

అనంతపురం, ఆగస్టు 19, (ప్రభాతవార్త బ్యూరో)

గత కొన్ని ఏళ్లుగా పత్తి పంట సాగు చేసి మంచి ఆదాయాన్ని ఆర్జిస్తున్న యాడికి, పెద్దవడుగూరు, తాడపత్రి ప్రాంత రైతులకు ఈ ఏడాది కష్టాలు వచ్చాయి. ఎలినినో ప్రభావముల ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షాలు రాక రైతులు కష్టాల్లో మునిగిపోయారు. జూన్ నెలలో సరిగా వర్షాలు రాక, ఒక మేర వర్షం వచ్చినా పదును సరిగా కాకపోయినప్పటికీ వివిధ దశల్లో యాడికి మండలంలోని వీ కొట్టాలపల్లి, వేములపాడు, తిప్పారెడ్డిపల్లె, చీముల వాగుపల్లి తదితర గ్రామాలు, పెద్దవడుగూరు, తాడపత్రి రూరల్, తదితర మండలాల రైతులు పత్తి పంట సాగు చేశారు.. మొదటి దశలో వేసిన పత్తి సరిగా మొలకెత్తలేదని, మళ్లీ రెండు మూడు దశల్లో పత్తి విత్తనాలు కొనుగోలు చేసి ఆ మొక్కల మధ్యలో నాటారు. అయినా సరిగా వర్షం రాకపోవడంతో పత్తి మొలకెత్తలేదు.. దీంతో రైతులు రోజు ఆకాశం వంక చూడడం పని అయింది. తమ భూమిలో పత్తి సరిగా మొలకెత్తకపోవడం, మొలకెత్తనివి అక్కెక్కడ మాత్రమే మొక్కలు ఉండడంతో

మిగతా 4లో....

తలారి రంగయ్యను గెలిపించుకు రండి.. మంచి రోజులు రానున్నాయి



మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన దుర్గం నేతలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 19, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కళ్యాణదుర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడగట్ట కిష్టప్ప, మున్సిపల్ అధ్యక్షుడు దొడగట్ట మురళి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా దొడగట్ట కిష్టప్పతో జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. గతంలో వైఎస్సార్ కుటుంబం కోసం కిష్టప్ప చేసిన కృషిని, పార్టీ కార్యక్రమాల్లో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యకర్తలను, పార్టీ నాయకులను పేరుపేరునా గుర్తుంచుకుని ఆప్యాయంగా పలకరించడం జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిత్వానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జగన్‌మోహన్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులో పార్టీకి మంచి రోజులు రానున్నాయని ధైర్యం కల్పిస్తూ, ప్రజా నాయకుడు డాక్టర్ తలారి రంగయ్యను 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుని రావాలని సూచించినట్లు దొడగట్ట కిష్టప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు ఓల్టేజీ సమస్యలను పరిష్కరించండి

మడకశిర టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

మంత్రి గొట్టిపాటికి ఎం.ఎస్.రాజు వినతి

మడకశిర నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపా టి రవిను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రిని వారి కార్యాలయంలో ఈ రోజు ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మడకశిర నియోజకవ ర్గంలో నెలకొన్నలో ఓల్టేజీ సమస్యలు, రైతులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు ఎం.ఎస్.రాజు అలుపెరుగని శ్రామికుడిలా పనిచేస్తున్నారు.

ఎక్సైజ్ శాఖలో వాహనాల వేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

హిందూపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.గోవింద నాయక్ ఆధ్వర్యంలో 9 వాహనాలను వేలం నిర్వహించారు. మొత్తం 11 వాహనాలకు రవాణా శాఖ పర్యవేక్షణలో నిర్వహించిన వేలం నందు మొత్తం వాహనాల విలువ రూ. 52,000 నిర్ణయించగా ప్రభుత్వ ఖజానాకు రూ. 68,086 ఆదాయం వచ్చినట్లు సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఆంధ్ర మద్యం 16, 55 కర్ణాటక మద్యం కేసుల నందు గతంలో పట్టుబడిన కేసుల్లో, పంచాయతీ దారుల ఆధ్వర్యంలో 123 లీటర్ల మద్యం ధ్వంసం చేసినట్లు చెప్పారు. మద్యం విలువ రూ.73,867 రూపాయలుగా నిర్ధారించడమైనది. అలాగే స్థానికంగా రెండు రోజులపాటు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల నందు కర్ణాటక, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యం రవాణా పైన నిఘా ఉంచి కర్ణాటక మద్యం, ఆంధ్ర మద్యం, బహిరంగ ప్రదేశాల నందు మద్యం సేవించిన వారి మీద, మొత్తం 9 కేసులు నమోదు చేసి 9 ముద్దాయిలని అరెస్టు చేసి రిమాండ్ కి పంపడమైనది. వీరి నుండి సుమారు 9 లీటర్ల కర్ణాటక, ఆంధ్ర మద్యమును స్వాదినపరుచుకొని, కేసులు నమోదు చేసి రిమాండ్ పంపడమైనది. ఈ దాడుల నందు ఎస్ఐలు పృథ్వి, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్స్ రమణ, వెంకటేశు, నరసింహ, సతీష్ అలాగే కానిస్టేబుల్స్ సుధాకర్ రెడ్డి, రంగదామ, ఆంజనేయులు, కుమారు, రవీంద్ర, శివకుమార్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి దక్కిన గౌరవం.. ఎస్ఐ సుమన్‌కు ఘన సన్మానం



యస్ఐ.సుమన్ ను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

శెట్టూరు ఆగస్టు 19 ప్రభాతవార్త

విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న శెట్టూరు ఎస్ఐ సుమన్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆగస్టు 15న అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఎస్ఐ సుమన్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి టైగర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ సుమన్‌ను శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకుంటూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రక్షణ కల్పిస్తూ ప్రజలకు న్యాయం చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎస్ఐ సుమన్‌కు ఉత్తమ సేవా పురస్కారం దక్కడం శెట్టూరు మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు లింగప్ప, చింతర్లపల్లి మాజీ సర్పంచ్ బాబురావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గౌరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ

గ్రామంలో విచారణ చేస్తున్న ఆర్డీఓ

బ్రహ్మసముద్రం ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని పడమటి కోటిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన భూ అక్రమ రిజిస్ట్రేషన్ పై బాధితులు ఫిర్యాదు మేరకు బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు పడమటి కోడిపల్లెలో పర్యటించి ఓ అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో కలిసి గ్రామంలోని పెద్దమనుషులను విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గణితం పిజిటి గేస్ట్ ఫ్యాకల్టీ కి దరఖాస్తు ఆహ్వానం

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రిన్సిపాల్ కె ప్రియాంక

మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఏపీ ఆదర్శ పాఠశాలలో గణితం పిజిటి గిస్ట్ ఫ్యాకల్టీ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తులను అర్హులైన అభ్యర్థుల నుండి స్వీకరిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రియాంక తెలిపారు. ముఖ్యంగా తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు గణితం బోధించడానికి అనుభవం, సామర్థం ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో పీఎం శ్రీఆదర్శ పాఠశాలలోని కార్యాలయంలో పూర్తి వివరాల కోసం సంప్రదించి త్వరలో దరఖాస్తులను అందజేయాలని ఆమె కోరారు.

మొక్కజొన్న పంట పై అడవి పందుల దాడి భారీగా నష్టపరిచిన వైనం

రాయదుర్గం ఆగస్టు 19 ప్రభాతవార్త

మొరపెట్టుకుంటున్న రైతు జానకమ్మ

రాయదుర్గం మండలం మల్లాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో రైతు జానకమ్మ లక్ష్మీదేవిలా పొలాల్లో గత వారం రోజుల నుండి అడవిపందులు దాడి చేసి పంటను తీవ్రంగా నష్టపరిచాయి దీంతో దాదాపు లక్ష రూపాయలు వరకు నష్టపోయినట్లు రైతు జానకమ్మ కన్నీరు మున్నీరు అవుతోంది ఈ విషయాన్ని అటవీ అధికారుల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు డివిజనల్ రెవెన్యూ ఫారెస్ట్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ అధికారి ఆంజనేయులు వ్యవసాయ అధికారులు ఉమాదేవి పంటను సందర్శించి మొక్కజొన్న పంటను తీవ్రంగా నష్టపరిచిన విషయాన్ని చూసి పంట నష్టాన్ని అంచనా వేశారు అనంతరం పై అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు రైతుకు నష్ట పరిహారం చెల్లించే విధంగా సిఫారసు చేస్తున్నట్లు వారు హామీ ఇచ్చారు ప్రస్తుతం ఎల్లినోతో వర్షాలు లేకపోవడంతో ఉన్న కొద్ది దాంట్లోనే సాగు చేసుకుని ఉన్న మొక్కజొన్న పంటను అడవిపందులు దాడిలో నష్టపోవడం దురదృష్టమని రైతులు వాపోతున్నారు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు

ప్రయాణికులకు మెరుగైన సేవలందించండి

నూతన డిఎం ను కోరిన ఎన్ఎంయు

డిఎం కు పుష్పగుచ్ఛమందిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త

హిందూపురం ఏపీఎస్ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు అవసరమైన రోడ్లలో బస్సులను ఏర్పాటు చేసి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిఎం రామకృష్ణను కోరారు. కదిరి ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఎంఎఫ్ గా పనిచేస్తూ పదోన్నతి పై హిందూపురానికి వచ్చి బుధవారం డిపో మేనేజర్ గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయు నాయకులు డిఎం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి స్వాగతం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో, రీజనల్ నాయకులు రాజారెడ్డి, వెంకటేష్ కిరణ్ కుమార్, రంగనాథ్, టిఎస్. నాథ్, ఎల్. ఎన్.టి.రెడ్డి, రవికుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడి చిన్నారులకు వైద్య పరీక్షలు

చిన్నారులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి శ్రవణ్ కుమార్

డి.హిరెహాళ్ ఆగస్టు 19 ప్రభాతవార్త

వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేని 1నుండి 5 సంవత్సరముల వయసుగల అంగనవాడి చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రవణ్ కుమార్ పరీక్షలు నిర్వహించారు. బుధవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాయదుర్గం ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో తీవ్రమైన పోషణకు గురైన చిన్నారులకు వైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలకు మండల కేంద్రంలోని పలు అంగనవాడి కేంద్రాల నుండి 48 మంది చిన్నారులను తల్లులు, అంగనవాడి కార్యకర్తలు వైద్య పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో చిన్నారులందరికీ రక్త పరీక్షల అనంతరం వైద్యాధికారి సలహాలు, సూచనల మేరకు ఐరన్ సిరప్ తో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ సిడిపిఓ మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలకు మాంసకృతులతో కూడిన పౌష్టికాహారాన్ని అందించి చిన్నారులు ఆరోగ్యంగా ఉండేల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వైద్యాధికారి ముగ్గురు చిన్నారులను న్యూట్రిషన్ రిహాబిటేషన్ సెంటర్ కు పంపేందుకు నిర్ణయించరని సిడిపిఓ వైద్యాధికారి సలహా మేరకు తల్లిదండ్రులు తమ చిన్నారులను అనంతపురం ఎంఆర్ సీ కి తీసుకెళ్లాలని ఆమె తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.ఉమారాణి అంగన్వాడి కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్స్ నూతన కార్యవర్గం ఎంపిక అధ్యక్షుడిగా తాయి శ్రీనివాసులు

రాయదుర్గం ఆగస్టు 19 ప్రభాతవార్త

తాయి శ్రీనివాసులు

పోరాలు ధనార్జన



పేరు మీ సత్యనారాయణ

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు 2026-2027 సంవత్సరమునకు ఫాస్ట్ రీజియన్ చైర్ పర్సన్ శంకర్ బాబు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడినది అధ్యక్షులుగా లయన్ తాయి శ్రీనివాసులు సెక్రెటరీ గా లయన్ పోరాళ్ళు ధనార్జున. కోశాధికారిగా లయన్ పేర్మి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా లయన్ ఎస్ ఎల్ వి శ్రీనివాసులు లయన్ యు ఉమామహేశ్వరరావు మెంబర్షిప్ చైర్మన్గా లయన్ వి అంబాజీరావు కోఆర్డినేటర్ గా లయన్ వెంకట రమేష్ ఎంఈఓ చైర్ పర్సన్ గా అబ్దుల్ కాలిక్ క్లబ్ మార్కెటింగ్ సభ్యులుగా ఎస్ అశోక్ కుమార్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ శంకర్ బాబు రీజియన్ చైర్ పర్సన్ గా జి ఎన్ శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు సభ్యులుగ బాలాజీ ఎల్ఐసి రవికుమార్ పి సుధీర్ ఆర్ సత్యనారా యణ పి శ్రీనివాసులు అబ్దుల్లా నాగరాజ్ శ్రీనివాసరావు ఎల్ఐసి వారిని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గత 25 సంవత్సరముగా లయన్స్ క్లబ్ స్థాపించి ఐదు వేలకు పైగా కంటి ఆపరేషన్లు ఉచిత మేఘ వైద్య శిబిరములను ఏర్పాటు చేసి ఆర్ట్ క్యాంపు కూడా ఏర్పాటు చేసి అనేక సామాజిక సేవా కార్యక్రమములు చేసి సేవల అందించడం కూడా జరిగింది రాబోవు రోజుల కూడా మరిన్ని సేవా కార్యక్రమములు కంటి వైద్య శిబిరంలో ఏర్పాటు చేసి సేవ చేయుటకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

పెన్నహోబిళంలో కనువిందు చేస్తున్న జలపాతాలు..!!

- మోపిడి లింక్ ఛానల్ నుండి ఎంపీఆర్‌కు విడుదలవుతున్న నీరు - పర్యాటకులను ఆహ్లాదపరుస్తున్న తుంగభద్ర జలపాతాల సోయగాలు

లక్ష్మీనరసింహస్వామి

కల్వర్టుపై నుండి క్రిందకు దుముకుతున్న నీరు దృశ్యాలు

ఉద్భవలక్ష్మి అమ్మవారు

ఆకట్టుకునే విగ్రహాలు

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం పరిసరాల్లో జలపాతాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. ఈనెల 10వ తేదీన తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్‌సీ కాలువకు నీటిని విడుదల జరుగగా రెండు మూడు రోజుల నుండి మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్దగల లింక్ ఛానల్ ద్వారా ఎంపీఆర్‌కు (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) నీటిని విడుదల చేస్తున్నారు. పెన్నహోబిళం క్షే త్రం గుండా ఎంపీఆర్ కాలువ ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఆనకట్టపై నుండి క్రిందకు దుమికే నీరు చూపరులను కట్టిపడేస్తోంది. క్షేత్రం గుండా నీరు పారుతున్న విషయం ఇప్పుడిప్పుడే పర్యాటకులకు తెలుస్తుండగా అతికొద్ది మంది మాత్రమే జలపాతాలను చూడటానికి వస్తున్నారు. కొండమీదగల లక్ష్మీనరసింహస్వామివారిని, కొండ క్రింద గల ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయాలను, ప్రధాన ఆలయం ముందుగల ఉగ్రనరసింహస్వామి, ప్రహ్లాదుడు, హిరణ్యకసిపుడు విగ్రహాలను దర్శించుకొంటున్నారు. పెన్నహోబిళానికి సమీపంలోని యేటి గంగమ్మ దేవాలయంను సందర్శించి అక్కడ నీటి ప్రవాహంలోనూ హాయిగా గడుపుతున్నారు. నీటి ప్రవాహం ఇప్పుడిప్పుడే మొదలవుతున్న నేపథ్యంలో పర్యాటకులు నీటి ప్రవాహంలోకి దిగి సెల్ఫీలు తీసుకొంటూ పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ఆయన అధికారులు చర్యలు చేపట్టి సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఉరవకొండ మండల కేంద్రానికి కేవలం 11.5 కిలో మీటర్ల దూరంలో, జిల్లా కేంద్రం నుండి 42 కిలో మీటర్ల దూరంలోనున్న పెన్నహోబిళ క్షేత్రం పర్యాటకులు, భక్తులకు అహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుండటం విశేషం.

కనేకల్ క్రాస్ లో నారా లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు

స్థలం పరిశీలిస్తున్న డీఎస్పీ రవిబాబు

కనేకల్లు ఆగస్టు 19 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ నెల 25వ తేదీన మంగళవారం కనేకల్ క్రాస్‌కు రానున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. నారా లోకేష్ పర్యటనకు సంబంధించి స్థల పరిశీలనకు డిఎస్పి రవిబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో పోలీస్ డిపార్టమెంట్ ఆధ్వర్యంలో పర్యటన నిర్వహించనున్న ప్రాంతాన్ని పరిశీలించి, సభా స్థలం, వాహనాల రాకపోక లు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నా రు. నారా లోకేష్ పర్యటన విజయవంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. లోకేష్ పర్యటన నేప థ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిఎస్పి రవిబాబు పోలీస్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిఐ వెంకట రమణ ఎస్సై నాగ మధు బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

హిందూపురం టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ ప్రక్రియ పరదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి నిర్వహించనున్న హియరింగ్ ప్రక్రియపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. హియరింగ్లో వచ్చే అభ్యంతరాలు క్లైమ్లను నిబంధన ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత ఆధారాలతో పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అనర్హులను తొలగించాలని తెలిపారు. హియరింగ్ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా అధికారులు వ్యవహరించాలని తెలిపారు. హియరింగ్ ప్రక్రియపై ప్రజలకు ముందుగానే స్పష్టమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి దశలో పారదర్శకతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తహసిల్దార్ వెంకటేష్, హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈకేవైసీ గడువు పొడగింపు

హిందూపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఈనెల 16వ తేదీ వరకు ఉన్న ఈకేవైసీ గడువును ఈ నెల ఆఖరి 23వ తేదీ వరకు పొడిగించినట్లు హిందూపురం తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. గ్యాస్ వినియోగదారులు ఆయా ఏజెన్సీల వద్ద తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని లేని పక్షంలో గ్యాస్ సరఫరా లో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. వినియోగదారులు సంబంధిత గ్యాస్ కంపెనీల యాప్ ద్వారా కూడా పీకేవైసీ చేసుకోవచ్చని అన్నారు. ఈనెల 23వ తేదీలోపు వినియోగదారులంతా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

ఎస్.రాయాపురం, కొంకల్లులో ఎంపీడీఓ కేశవరెడ్డి పర్యటన

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

గుడిబండ ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎస్.రాయాపురం, కొంకల్లు గ్రామాల్లో ఎంపీడీఓ కేశవరెడ్డి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కూలీలకు పనిదినాలు కల్పించడంతో పాటు పనులను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి అక్కడి సౌకర్యాలను తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

22వ తేదీ మెగా రక్తదాన శిబిరం

హిందూపురం టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రముఖ సినీ కథానాయకుడు, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ఈనెల 22వ తేదీ శనివారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు, మెగా అభిమానులు నిమ్మకాయల రాము, బలిజ విశ్వనాథ్ లు తెలిపారు. హిందూపురం పరిసర ప్రాంతాలలోని మెగాస్టార్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, సామాజిక సేవాకర్తలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

03ATP27_03ATP27.qxd 19-08-2026 PM 10:28 Page 1

బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీపీ

విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం ఆగష్టు 19 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ 34% రిజర్వేషన్ కల్పిస్తూ దానికి చట్టసభ అధికారికంగా ఆమోదం ప్రకటించడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఎంపీపీ దాసరి సునీత హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాధాలు తెలిపారు.బుదవారం బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ టిడిపి అంటేనే బీసీల పక్షపాతి అని గతంలో నందమూరి తారకరామారావు 20% బీలకు రాజ్యాధికారం దక్కేలా ప్రకటించారని దానిని నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు 34% పెంచారని గుర్తుచేశారు.బీసీలు టిడిపి కి రుణపడిఉంటారన్నారు.రిజర్వేషన్ అనేది బీసీలకు భిక్షకాదు బాగస్వామ్యం అని భరోసా కాదు అధికార లో భాగమని బీసీలను గుర్తించి రాజ్యాదికారం కల్పించారు.దేశచరిత్రలోనే టిడిపి పార్టీకి బీసీలు గర్వపడేలా ఒక బీసీ నాయకుడిని రాష్ట్ర అధనయక్షుడుగా చేసి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంది.రాజకీయాల్లో కొన్నివర్గాలకే పరిమితమైన రోజుల్లో టిడిపి పార్టీ ఆవిర్భవించిన తర్వాత అణగారిన వర్గాలు కూడ రాజ్యాధికారంలో భాగమే.ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ,టిడిపి సీనియర్ నాయకుడు పెద్దప్ప,నాగార్జున,మల్లికార్జున, బుల్లే నారాయణస్వామి తదితిరులు పాల్గొన్నారు.

దళిత కాలనీల సమస్యలు పరిష్కరించాలని జీప్పు యాత్ర

దళితుల సమస్యల పై మాట్లడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

బుక్కరాయసముద్రం ఆగష్టు 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో దళిత కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని సామాజిక శంఖారావం నాయకులు,కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ స్మశాన వాటికలకు దారులు లేవు,ఇళ్ల స్థలాలు లేవు,తాగునీరులేదు, కులవివక్ష కొనసాగుతోంది గ్రామాలవారిగా సమస్యల పై అధికారులు తక్షణం స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని, దళిత కాలనిల్లో మౌళిక వసతుల కొరత తీవ్రంగా ఉన్నాయన్నారు.ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి సంక్షేమంగురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో ప్రజలు ఇప్పటికి కనీస సౌకర్యాలకోసం అధికారులచుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.కాలనిల్లో డ్రైనేజులు, సీసీరోడ్లు,లో-వోల్టేజి సమస్యలు, ఇళ్లస్థలాలు, పంచాయితీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వన్ని డిమాండుచేవారు.ఇలాంటి సమస్యలు మండలంలో ప్రతి గ్రామంలోను దళితుల సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పుల్లన్న,మండల నాయకులు నాగలింగమయ్య, కొండప్ప,సాయి,హరికిష్ణ,పుల్లన్న,హనుమంతు,తదితిరులు పాల్గొన్నారు.

వరి సాగుపై రైతులకు అవగాహన..

వరి పొలంలో తడి-పొడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

గార్లదిన్నె, ఆగష్టు 19,ప్రభాత వార్త: ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో కల్లూరు, కల్లూరు అగ్రహారం గ్రామాల్లో వరి రైతులతో ఏడిఏ వెంకట్‌కుమార్ సమావేశమయ్యారు. ఇప్పటికే నాట్లు వేసిన రైతులు తడి-పొడి పద్ధతిలో నీటిని పొదుపుగా వినియోగించాలని, ఇంకా నారు పోసిన వారు నీటి లభ్యతను బట్టి మాత్రమే నాట్లు వేసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు వరి సాగు తగ్గించాలని కోరారు. ఏపీఎయిమ్స్ యాప్‌లో రైతులు స్వయంగా పంట నమోదు చేసుకుని రైతు సేవా కేంద్రం సిబ్బందితో నిర్ధారించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోముశేఖర్, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతున్న ఆలం వెంకట నరస నాయుడు

కరపత్రాలు అందిస్తున్న టిడిపి నాయకులు

నార్పల ఆగస్టు 19, ప్రభాతవార్త

నార్పల మండ్నల కేంద్రం లో అంబేద్కర్ నగర్ 2 లో రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి డోర్ టు డోర్ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో రికార్డు స్థాయి పురోగతి సాధిస్తోంది. రాయలసీమను ఆర్టికల్చర్ హబ్ గా మారుస్తూ సాగునీటికి రూ. 12,484 కోట్లు కేటాయించడమే కాక, అనంతపురం,కడప,కర్నూలు జిల్లాల్లో సోలార్,విండ్,డిఫెన్స్ ప్రాజెక్టులు, డ్రోన్ సిటీ, స్టీల్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలకు శ్రీకారం చుట్టరన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తలారి కుళ్లాయప్ప ,సొసైటీ అధ్యక్షులు మహేష్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు ఎర్రి నాగప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పి యల్ లక్ష్మి నారాయణ, నాగభూషణ,చంద్రబాబు, ఆలయ చైర్మన్ నాగార్జున యూనిట్ ఇంచార్జు నడిమింటి రాము, బాబావలి,బూత్ ఇంచార్జ్ లు ప్రసాద్ నాయుడు,గణేష్,ప్రకాష్ నాయుడు,గోవర్ధన్ గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలం లోని సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడి సహాయకుల పోస్టులు ఇంటర్వ్యూలు

నల్లచెరువు ఆగష్టు 19 ప్రభాతవార్త

నల్ల చెరువు ఐసిడిఎస్ కార్యాలయం నందు బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ నిహారిక ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కదిరిఏరియా నల్లచెరువు,గాండ్లపెంట, తనకల్లు మండలాలకు సంబంధించిన అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు ఇంటర్వ్యూలు గురువారం ఉదయం 11, గంటలకు కదిరి ఆర్డీవో కార్యాలయం నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ హాజరు కావాలని వారు తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎం.బండమీదపల్లి పాఠశాల విద్యార్థి

బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

రాప్తాడు ఆగస్టు 19 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని ఎం.బండమీద పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వరుణ్ తేజ్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వచ్చే నెల సెప్టెంబర్ 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగే పోటీల్లో పాల్గొంటాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్, పిడి. దండు ఓన్నూరప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికై పాఠశాల, మండలం, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారున్ని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఎం.బండమీదపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

రాప్తాడు ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఎం.బండమీదపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

మండల పరిధిలోని ఎం.బడమీదపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పునీత్ కుమార్, రవిశంకర్ లు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పోటీ పరీక్షలో గ్రామీణ ప్రాంతానికి చెందిన మా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ఎంపిక కావడం ఎంతగానో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ మరియు మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా విద్యార్థులకు లభించే ఆర్థిక సాయం వారి ఉన్నత చదువులకు ఎంతో దాతృత్వాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఎన్ఎంఎంఎస్ కు ఎంపికై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులు పునీత్ కుమార్, రవిశంకర్ లను, వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలు ప్రారంభం

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2026-27 విద్య సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ దూరవిద్య కోర్సులలో ప్రవేశాలను ప్రారంభించినది. ఈ మేరకు అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్, 02 ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులకు ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.పి.పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ఆర్.శ్రీరాములు మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరంలో దూరవిద్య విధానంలో బీఏ, బీకామ్, బీఎస్సి, బీ.ఎల్.ఎ.ఎస్.ఈ తో పాటు మొత్తం ఆరు ప్రోగ్రాములు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిగ్రీ ప్రవేశాలు కోరుకొనే అభ్యర్థులు ఈకోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇంటేర్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7382929602, 9030102653 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

నోటీసు అందుకున్న ప్రతి ఒక్కరు విచారణకు హాజరు కావాలి

- శింగనమల నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి కిరణ్మయి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

సర్-2026లో భాగంగా నోటీసు అందుకున్న ప్రతి ఒక్కరు ఎఈఆర్ఓ దగ్గర విధిగా విచారణకు హాజరు కావాలని హాజరు కాకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నిర్దేశిత 12 రకాల డాక్యుమెంట్స్ తో విచారణ అధికారి వద్దకు వెళ్లి తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను చూపాలని తెలిపారు. దీని వల్ల మీ ఓటు హక్కు పునరుద్ధరించే అవకాశం ఉందని, ఈ నెల ఆగస్టు 30వ తేది వరకు ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే క్లైమ్ చేసుకోవచ్చని, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 28వ తేది వరకు అభ్యంతరాలను క్లియర్ చేయించాలని ఫైనల్ ఓటరు జాబితా అక్టోబర్ 3వ తేదిన ప్రచురించ బడునని, అందుకు నియోజకవర్గంలోని అందరు ఓటర్లు సహకరించాలన్నారు. ఆగస్టు నెల 22, 23, 29, 30 తేదీలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు ఈ తేదీలలో బిఎల్ఓలు, వారి పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 9 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ తేదీలలో ఫారం-6, ఫారం-7, -8, క్లైమ్‌లు బిఎల్ఓల వద్ద ఉంటాయని, ఓటర్లు చేర్పులు, మార్పులు, తొలగింపులు ఉంటే బిఎల్ఓల వద్ద క్లైమ్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

గృహిణుల సేవలకు టాటా టీ చక్ర గోల్డ్ వందనం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త

గృహిణుల నిస్వార్థ సేవలను గౌరవిస్తూ టాటా టీ చక్ర గోల్డ్ ఘనం సోచ్ పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. జీతం, జీతపు చీటీ లేకపోయినా కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో గృహిణుల పాత్ర ఎంతో కీలకమని ఈ ప్రచారం చాటి చెబుతోంది. గృహ రుణం కోసం దరఖాస్తు చేసే కుటుంబం నేపథ్యంలో రూపొందించిన ప్రచార చిత్రంలో, భార్యకు జీతం రాకపోయినా ఇంటి నిర్వహణలో ఆమె చేస్తున్న కృషి విలువైనదేనని చూపించారు. కుటుంబాన్ని నిర్మించడంలో భార్యాభర్తలు సమాన భాగస్వాములనే సందేశాన్ని ఈ ప్రచారం అందిస్తోంది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్ శరత్ వర్మ మాట్లాడుతూ, గృహిణుల కనిపించని శ్రమను గుర్తించి, వారి కృషి పట్ల గౌరవాన్ని పెంచడమే ఘనం సోచ్ లక్ష్యమని తెలిపారు.

రామాయణీ సమ్మాన్ అవార్డు అందుకున్న డా.మాడ్గుల ప్రఫుల్లా

అవార్డు అందుకుంటున్న డా.మాడ్గుల ప్రఫుల్లా

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో రామాయణ్ రీసెర్చ్ కౌన్సిల్, గోస్వామి తులసీదాస్ జయంతి సందర్భంగా, భారతీయ అధ్యయన కేంద్రం సహకారంతో ప్రదానం చేయనుంది. ఈ సంవత్సరం దేశంలోని 28 మంది విశిష్ట వ్యక్తులను ఏడు విభాగాల్లో ఎంపిక చేశారు. నగరానికి చెందిన డాక్టర్ ప్రఫుల్ల రామాయణీ సమ్మాన్ అవార్డు అందుకున్న డా.ప్రఫుల్ల అవార్డును అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీరామచరితమానస్ మరియు శ్రీరామ భక్తి సంగీత రంగంలో ఆరు దశాబ్దాలుగా సంస్కృతాంధ్ర భాష తెలుగులోకి ఎన్నో కావ్యాలు రచించడం మే కాకుండా, అష్టావధానాలలోను, రామాయణ మహాభారత ప్రవచనాలలో సేవలందించినందుకు అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆత్మీయులు బంధువులు కుటుంబ సభ్యులు సత్యప్రసాద్,, వెంకటలక్ష్మి సాయి శ్రీకర్, లలిత సుశ్రుత, అభిజిత్ అథర్వ మోహన్ రావు, తదితరులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఎకోసినర్జీ-2026..

- అనంత ప్రధాన వీధుల్లో యువత భారీ ర్యాలీ..

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రకృతి, పర్యావరణం, నీటి వనరుల పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఎన్‌డబ్ల్యూసీ) అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ తోట సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అలెగ్జాండర్ లగ్జరీ హోటల్‌లో ఎకోసినర్జీ-2026 ఎలైట్ పీపుల్ మీట్ నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సుమారు 1,500 మంది యువతతో గ్రీన్ మార్చ్ నిర్వహించి చెట్లను కాపాడాలి, నీటిని సంరక్షించాలి, ప్రకృతిని రక్షించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు నీలవేణి, గౌతమి అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎన్‌డబ్ల్యూసీ జాతీయ చైర్మన్ రాహుల్ ద్వివేది, రాష్ట్ర చైర్మన్ అంబటి నవ కుమార్, ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధి హిమాకర్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి రవిశంకర్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామ్ చౌదరి, బీజేపీ నాయకులు లలిత్ కుమార్, డిస్కవరీ అనంతపురం అనిల్, ఫార్మసీ కాలేజీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమ విజయానికి జిల్లా డైరెక్టర్లు డా. పోగుల నాగేంద్ర బాబు, శైలజ కుమారి, కొండారెడ్డి, కోఆర్డినేటర్లు కురుగుంట మనోహర్, అఖిల్ తోట, జిల్లా బోర్డు సభ్యుడు సాయి, రివర్స్ బోర్డు సభ్యుడు వలి, క్లైమేట్ ఎడ్యుకేషన్ బోర్డు సభ్యులు వీరేష్, పార్థసారథి, మంజుల, శరణ్య, తాడిపత్రి అసెంబ్లీ కోఆర్డినేటర్ గౌస్, గుంతకల్లు అసెంబ్లీ కోఆర్డినేటర్ మారుతి యాదవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు శివ యాదవ్, వీరేష్ తదితరులు కృషి చేశారు. భవిష్యత్‌లో ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, యువత, రైతులతో కలిసి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎన్‌డబ్ల్యూసీ ప్రతినిధులు తెలిపారు.

మండల స్థాయిలోనే పిజిఆర్ఎస్ సమస్యలు పరిష్కారం - తహశీల్దారు శేషారెడ్డి

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శేషారెడ్డి

మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు శింగనమల తహశీల్దారు శేషారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలు తమ చిన్నపాటి సమస్యల కోసం జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా స్థానిక, మండల స్థాయిలోనే అర్జీలు సమర్పించడం ద్వారా వాటికి వేగంగా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకంగా, బాధ్యతా యుతంగా నిర్వహిస్తున్నామని అర్జీదారులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చిన్న పత్రికల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు

నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి మధ్యతరహా, చిన్న పత్రికల పరిరక్షణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాయలసీమ జిల్లాలు ఇన్చార్జి జయరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న దినపత్రికలు అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నూతన కమిటీలను ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం డీఎస్పీ చంద్రశేఖర్ హాజరై ఆంధ్రప్రదేశ్ మీడియం స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు మాట్లాడుతూ..చిన్న, మధ్యతరహా పత్రికల పరిరక్షణకు, అలాగే అందులో పని చేస్తున్న జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తామన్నారు.

నేరాల నియంత్రణే ధ్యేయంగా నాయినపల్లి క్రాస్ వద్ద స్ట్రీట్ కార్నర్ సమావేశం

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్.ఐ.కె.ప్రసాద్

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయినపల్లి క్రాస్ వద్ద స్ట్రీట్ కార్నర్ వద్ద నేరాల నియంత్రనే ధ్యేయంగా ఎస్.ఐ.కె.ప్రసాద్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న నేరాలు, అసాంఘీక కార్యకలాపాల వల్ల జరుగుతున్న నష్టలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలు ముఖ్యంగా యువత పాటించాల్సిన చేయకూడనివి, చేయాల్సినవి ఏమిటో సవివరంగా వివరించారు.

వర్షం కోసం బొడ్రాయికి 108 బిందెలతో జలాభిషేకం

బొడ్రాయికి పూజలు చేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వర్షాలు సంవృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ బుధవారం గొర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామం నడిబొడ్డున ఉన్న బొడ్రాయికి 108 బిందెలతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంవృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు భాగా పండి గ్రామాల్లో సుఖ సంతోషాలు నెలకొనాలని వారు ప్రార్థించారు. అనంతరం వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు ఆత్మరామ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్ల సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ జిల్లా సమావేశాలు

ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎస్ ముజుబ్ ఫాష ఐటిస్ ఆఫీసర్‌ని సన్మానిస్తున్న దృశ్యం.

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపూర్ జిల్లా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వివార్షిక ఐదవ జిల్లా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ వి.వరప్రసాద్, సర్కిల్ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఎం.రాజశేఖర్ రెడ్డి, సర్కిల్ నాయకులు సుభాన్, నాగరాజు మరియు పద్మనాభ చారి, వెంకట్ నారాయణ, వెంకటరమణ మొదలగు వారు పాల్గొని ప్రసంగించారు. జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ముజీబ్ పాషా, డిప్యూటీ జనరల్ మెసేజ్ మేనేజర్స్ బాలగంగాధర్ రెడ్డి, జి.బాలాజీ పాల్గొన్నారు. ముజీబ్ భాషా మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ అయిన బిఎస్ఎన్ఎల్ అందరూ కూడా వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లల గురించి తగు జాగ్రత్తలు తీసుకుని వారిని వీలైనంత మంచి పొజిషన్స్‌లో ఉండేటట్టు చూడాలన, బిఎస్ఎన్ఎల్ సంస్థకు సంబంధించిన సేవల గురించి ప్రజలలో మరింత అవగాహన తీసుకురావాలని తద్వారా బిఎస్ఎన్ఎల్ సమస్య యొక్క అభివృద్ధికి కృషి చేయాలని బిఎస్ఎన్ఎల్ పెన్షన్లు అందరిని కూడా కోరడం జరిగింది. అసోసియేషన్ యొక్క జాతీయ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ యొక్క సమంజసమైన డిమాండ్ అయినా పెన్షన్ రివిజన్ వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. 2007 వేతనాల మీదనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. టెలికాం రంగం కేంద్ర ప్రభుత్వ నుండి ప్రభుత్వ రంగ సంస్థగా సంస్థగా మారిన సందర్భంలో పెన్షన్లకు రూల్ 37 ఏ సవ

04ATP13_04ATP13.qxd 19-08-2026 PM 10:31 Page 1

సర్ పై.. ఓటర్ల సందిగ్ధం!

- ఓటర్ల సంఖ్య తగ్గుతుండడంతో అయోమయంలో రాజకీయ పార్టీలు
- సర్ సర్వేతో రాజకీయ సమీకరణలు మారే అవకాశం



కంబదూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ సర్ ప్రక్రియ అనంతరం కంబదూరు మండలంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గడంతో రాజకీయ పార్టీల్లో సందిగ్ధం నెలకొంది. సర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు మండలంలో 43,349 మంది ఓటర్లు ఉండగా.. సర్వే అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలయ్యే నాటికి ఆ సంఖ్య 38,415కు చేరింది.సర్ సర్వేలో భాగంగా మొత్తం 38,415 మంది ఓటర్లు ఎన్యుమరేషన్ పత్రాలను సమర్పించారు. వీరిలో 37,777 ఓట్లు మ్యాపింగ్ కాగా.. మరో 638 మంది ఓటర్లు ఎన్యుమరేషన్ పత్రాలు సమర్పించినప్పటికీ మ్యాపింగ్ కాలేదు. దీంతో సర్వేకు ముందు ఉన్న ఓటర్ల సంఖ్యతో పోలిస్తే 4,934 ఓట్లు తగ్గడం చర్చనీయాంశంగా మారింది. అభ్యంతరాలకు అవకాశంముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిన అనంతరం జాబితాలో తమ పేర్లు కనిపించని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అర్హులైన ఓటర్లు బీఎల్ఓలు, బీఎల్ఏలను సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని కంబదూరు మండల తహశీల్దార్ బాలకిషన్ సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం6, తప్పుడు చేర్పులపై అభ్యంతరాలు లేదా అనర్హులైన ఓటర్ల తొలగింపునకు ఫారం7, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణలకు ఫారం8 వినియోగించాలని అధికారులు సూచించారు.తుది జాబితాపై ఉత్కంఠూప్లికేట్ ఓట్లు, మరణించిన వ్యక్తుల వివరాలు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను పరిశీలించి జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ అనంతరం వాటిని పరిశీలించి తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19న ప్రచురించే అవకాశం ఉంది.ప్రస్తుతం ఓటర్ల సంఖ్యలో చోటుచేసుకున్న భారీ వ్యత్యాసం నేపథ్యంలో తుది జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉంటారన్నది ఆసక్తికరంగా మారింది. తుది ఓటర్ల జాబితా ఆధారంగా మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ పార్టీల బలాబలాలు, ఎన్నికల సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

బ్రహ్మం చౌదరిని తన నివాసానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్.ఎస్.రాజు

- ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన బ్రహ్మంచౌదరి
- త్వరలోనే మళ్లీ కీలకంగా పని చేస్తారన్న ఎమ్మెల్యేలు సునీత, రాజు..

బ్రహ్మం చౌదరిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంఎస్.రాజు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యేఎమ్.ఎస్.రాజు పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్న అయన తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడలోఉన్న ఎమ్మెల్యేలు బ్రహ్మంచౌదరి ఇంటికివెళ్లారు. ఆయన్ని పరామర్శించి.. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా ఉందని బ్రహ్మం చౌదరి తెలిపారు. మరింత విశ్రాంతి తీసుకుని, మళ్లీ మీ సేవలు ప్రారంభించాలన్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీతో పాటు వివిధ సమయాల్లో పార్టీ కోసం అనేక సేవలందించిన బ్రహ్మంచౌదరి చిన్న వయసులోనే ఇలా అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అన్నారు. దేవుని దయ వలన ఆయన త్వరగా కోలుకున్నారని, మరికొద్ది రోజుల్లో కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా తన సేవల్ని తిరిగి ప్రారంభిస్తారని వారు తెలిపారు.

పోలీసు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు..

టెన్త్‌పి.జి దాకా ప్రతిభ చూపిన 109 మందికి రూ. 6.35 లక్షలు..

చదువులో ప్రతిభ చాటిన పిల్లలతో జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ ఆగస్టు 19 ప్రభాతవార్త

పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 109 మంది పోలీసు పిల్లలకు జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం ఖ్రిప్రతిభా పురస్కారాలుఖ్రి అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను బహుకరించారు. ఎస్పీమాట్లాడుతూ.. పోలీసుశాఖలో రాత్రింబవళ్లు విధి నిర్వహణలో బిజీగా ఉండే సిబ్బంది పిల్లలు చదువుల్లో రాణించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో దేశానికి, సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగభూషణం, పలువురు పోలీసు అధికారులు, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్, పలువురు పోలీసు అధికారుల సంఘం అడ్హక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూర్య కుమార్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికులు అఫ్రాన్ ధరిస్తేనే భద్రత

-కమిషనర్ జస్వంతరావు

అన్నా క్యాంటీన్‌లో అల్పాహార చేస్తున్నవారితో రుచి, శుభ్రతపై ఆరా తీస్తున్న కమిషనర్ జస్వంతరావు

అనంతపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో అఫ్రాన్ ధరించడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకోకుండా భద్రత వుంటుందని నగరపాలకసంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు తెలిపారు. బుధవారం ఆయన సాధారణ పర్యవేక్షణలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, పూడికతీత పనులు పరిశీలించడంతో పాటు బళ్లారి రోడ్డులోని అన్నా క్యాంటీన్ సందర్శించి అల్పాహార నాణ్యత, క్యాంటిన్ పరిసర ప్రాంతం పరిశుభ్రతపై ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా అఫ్రాన్ ధరించి విధులు నిర్వర్తించాలని, దీనివల్ల ప్రజలకు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్న సంకేతం వెళుతుందన్నారు. అంతేకాకుండా వాహనదారులుకు సైతం అఫ్రాన్ ధరిస్తే కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారన్న ధోరణితో వేగ నియంత్రణతో వెళుతారని, దీంతో కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా భద్రత వుంటుందన్నారు. ఈ మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు నిరంతరం దృష్టి సారించి అఫ్రాన్ ధరించేలా చూడాలన్నారు.

గుత్తా హరికి "కళారత్న" అవార్డు

అనంతపురము, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

అవార్డు అందుకుంటున్న గుత్తా హరి సర్వోత్తమ నాయుడు

జిల్లాకు చెందిన సీనియర్ కవి, రచయిత, సామాజిక కార్యకర్త, పాత్రికేయుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడుకు "కళారత్న" అవార్డు దక్కింది. ప్రముఖ సాంస్కృతిక సంస్థ "వే ఫౌండేషన్" 13వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతి వుపవాతి ఆడిటోరియంలో ఇటీవల అవార్డును ప్రదానం చేశారు. శ్రీనాథ మహాకవి ముని మనవడు, ప్రముఖ శాసన పరిశోధకులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.వి.ఉమ, జడ్పీ ఉప సిఈఓ డా.జి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ, మీడియా రంగాల్లో గుత్తా హరి విశేష సేవలందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా, ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఆయన పనిచేస్తున్నారు. పలు కవితలు, విమర్శ వ్యాసాలు, వార్తాకథనాలు రాసి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. గుత్తా హరికి "కళారత్న" అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులు క్రమశిక్షణగా ఉండాలి

- క్రమశిక్షణ తప్పితే మా దృష్టికి తీసుకురండి
- పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులు బయటకు వెళ్ళకూడదు
- క్రమశిక్షణ తప్పిన ఉపాధ్యాయులపై సీసీఏ రూల్స్ ప్రకారంగా చర్యలు తీసుకుంటాం
- జిల్లా విద్యాశాఖ అధికారి డా ఎన్.ఆయూబ్ హుస్సేన్

జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎన్.ఆయూబ్ హుస్సేన్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు క్రమశిక్షణగా ఉండాలని, ఎక్కడైనా ఉపాధ్యాయులు క్రమశిక్షణ తప్పితే ఆధారాలతో సహా మా దృష్టికి తీసుకువస్తే విచారణ చేసి సీసీఏ రూల్స్ ప్రకారంగా బాధ్యులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి డా ఎన్.ఆయూబ్ హుస్సేన్ తెలిపారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి విలేకరులతో మాట్లాడుతూ.... జిల్లాలో 1675 ప్రభుత్వ పాఠశాలల్లో 9884 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 1,67,434 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అనేక చర్యలు తీసుకుంటుంది. విద్యార్థులకు అవసరమయ్యే వసతులను కూడా కల్పిస్తుంది. అందువలన ప్రతి ఉపాధ్యాయుడు తమ వృత్తికి వంద శాతం న్యాయం చేసినప్పుడే గౌరవం పెరుగుతుందన్నారు. గతంలో ఉపాధ్యాయుడు అంటే ప్రతి ఒక్కరూ గౌరవించేవారని, ఏదైనా చెబితే దానిని అందరూ వినే వారన్నారు. అయితే రానురాను కొందరు ఉపాధ్యాయులు క్రమశిక్షణ తప్పడంవలన ఉపాధ్యాయులపై గౌరవం తగుతూ వస్తుందన్నారు. తాను జిల్లా విద్యాశాఖ అధికారిగా జిల్లాలో బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు పలువురు ఉపాధ్యాయులు క్రమశిక్షణ తప్పడంతో వారిపై విచారణ చేసి సీసీఎల్ రూల్స్ ప్రకారంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా కొందరు ఉపాధ్యాయులు అక్రమ సంపాదన కోసం వడ్డీ వ్యాపారం, రియల్ ఎస్టేట్, చీటీలు నిర్వహిస్తున్నారని కూడా మా దృష్టికి వస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇలాంటివి చేయడం సీసీఏ రూల్స్ కు విరుద్ధమన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు పాఠశాల పని వేళల మధ్యలో మధ్యాహ్నం భోజనానికి ఇంటికి లేదా బయటకు వెళ్తున్నారని కూడా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల పని వేళల్లో మధ్యలో బయటకు వెళ్లకూడదని ప్రభుత్వము జీవోను విడుదల చేసిందని, అలాగే సర్కులర్ ను కూడా జారీ చేసిందన్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే సంబంధిత పాఠశాల హెచ్ఎం తో రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణగా ఉంటూ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. విద్యార్థులను మీకు ఎవరు ఆదర్శం అని అడిగితే వెంటనే పలానా ఉపాధ్యాయుడు అని చెప్పేలా ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలన్నారు. ఏ పాఠశాలలోనైనా ఉపాధ్యాయులు పని వేళలు పాటించకపోయిన, పనివేళల సమయంలో మధ్యాహ్నం భోజనానికి ఇంటికి, బయటకు వెళితే అందుకు సంబంధిత పాఠశాల హెచ్ఎంలదే బాధ్యతన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణగా ఉంటూ తమ వృత్తికి గౌరవం తెచ్చేలా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ తమ పాఠశాలతో పాటు జిల్లాకు, విద్యాశాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేయాలని సూచించారు.

నార్పల ఎంజిబి పాఠశాలకు పక్కా భవనం మంజూరు చేయండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మంత్రి సవితకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో ఎంజిబి పాఠశాలకు పక్కా భవనం మంజూరు చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. 430 మంది బాలికలకు ఉపయోగపడే బిసి బాలికల హాస్టల్ మంజూరు కోసం వినతిపత్రం అందించడం జరిగిందని, అదే విధంగా నియోజకవర్గంలోని బిసి వర్గాలను దృష్టిలో ఉంచుకుని బిసి కమ్యునిటీ హాల్‌ను మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

ఎమ్మెల్సీ వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజు

శాసనమండలి సభ్యుడు వర్ల రామయ్య ను ఘనంగా సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త.

శాసనమండలి సభ్యునిగా ఎంపికైన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశంపార్టీ దళిత నాయకులు వర్ల రామయ్య ను బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పూలబొకే ఇచ్చి అభినందించాను. పార్టీకి వీరవిధేయుడిగా పనిచేసిన వర్ల రామయ్యకు తెలుగు దేశంపార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చి చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ కార్యక్రమంలో నాతోపాటు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, గుడివాడఎమ్మెల్యే వెనిగండ్ల రాము , పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏసిఏ సీనియర్ ఉమెన్ టీ-20 స్టేట్ ప్రొబబుల్ జట్టుకు ఐదు మంది ఎంపిక

నందిని హర్షియ తరుణం నెహా హరిత

అనంతపురం సిటీ, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఏసిఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీనియర్ ఉమెన్ టీ-20 స్టేట్ ప్రొబబుల్ జట్టుకు జిల్లా నుంచి ఐదు మంది క్రీడా కారులు ఎంపికయ్యారు. ఇటీవల వాయల్పాడులో నిర్వహించిన సీనియర్ ఉమెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను రాష్ట్ర టి-20 జట్టుకు ప్రొబబుల్స్‌లో ఎంపిక చేశారు. అనంతపురం జిల్లా కెప్టెన్ హరిత ఆల్ రౌండ్ కేటగిరిలోనూ, హర్షియ అత్యధిక పరుగులు సాధించడంలోనూ, నెహా సెంచురీ సాధించడంలో, నందిని అత్యధిక వికెట్లు సాధించడంలో, షేక్ తరుణం కీలక బౌలింగ్‌లో ప్రతిభ కనబర్చడంతో వీరిని టీ-20 రాష్ట్ర ప్రొబబుల్ జట్టుకు ఎంపిక చేశారు. జిల్లా నుంచి ఐదు మంది క్రీడా కారిణిలు రాష్ట్ర ప్రొబబుల్స్‌కు ఎంపిక కావడం పట్ల ఏడిసిఏ కార్యదర్శి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి

జడ్పి సీఈఓ విజయలక్ష్మి

ఏఓలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జడ్పి సిఇఓ విజయలక్ష్మి

అనంతపురం సిటీ, ఆగస్టు 19 ప్రభాతవార్త

స్థానికసంస్థల ఎన్నికల ముందస్తుఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయానలి జడ్పిసిఇఇఓ విజయలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జడ్పి కార్యాలయ ఏఓలతో బుధవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం ఓటరు జాబితా తనిఖీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, భద్రత ఏర్పాట్లు వంటి వాటిపై నిర్లక్ష్యం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. అదే విధంగా అవసరమైన బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రజలకు సకాలంలో సేవాలు అందించాలని, ప్రభుత్వ పథకాలు 100 శాతం లక్ష్యంతో పూర్తి చేయాలని ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని ఆదేశించారు. అదే విధంగా గ్రామీణ అభివృద్ధి పథకాలు, పెండింగ్ బిల్లులు, పనుల పురోగతిపై ఏఓలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పి కార్యాలయ ఏఓలు మల్లికార్జున, లియాజ్, నందకిషోర్, లెక్కల శ్రీనివాసులు, ముత్యాల రెడ్డి, శ్రీవాణి, మహబూబ్ వలి, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-సిడిఎంఏకి ఏపి ఎంఏఎఫ్ నాయకులు వినతి

సిడిఎంఏకి వినతిచేస్తున్న ఏపి ఎంఏఎఫ్ నాయకులు

అనంతపురం ఆగస్టు19 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి ఎంఏఎఫ్ నాయకులు సిడిఎంఏ సంపత్‌కుమార్‌కు వినతి చేశారు. బుధవారం విజయవాడలోని సిడిఎంఏ కార్యాలయంలో ఏపి ఎంఏఎఫ్ ఉపాధ్యక్షులు ఎం.అజయ్‌బాబు నేతృత్వంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిడిఎంఏకి అందజేశారు. ఈ సందర్భంగా రెగ్యులర్ కార్మికులకు సంబంధించిన సరెండర్ లీవ్ బకాయిలను పరిష్కరించాలని, అలాగే మున్సిపాలిటీలలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అడిషనల్ వర్కర్స్‌కు వేతనాల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్‌లు కట్ చేసి సంబంధిత ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, మున్సిపాలిటీలలో ఔట్సోర్సింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే 60 సంవత్సరాలు పైబడిన కారణంతో విధుల నుంచి తొలగించిన ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలవాలని సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, రామంజి, పాండు, శశిభూషణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత సమయంలోగా ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు19, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య పెంపుదల కోసం రూపొందించిన ఐగాట్ కర్మయోగి వేదికపై కేటాయించిన కోర్సులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా అధికారులు, ముఖ్యంగా విద్యాశాఖ అధికారులతో ఐగాట్ కర్మయోగి కోర్సుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయుడు తమకు కేటాయించిన ఐగాట్ కర్మయోగి కోర్సులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలి. పెండింగ్‌లో ఉన్న కోర్సులను వెంటనే పూర్తి చేసేలా శాఖాధిపతులు పర్యవేక్షించాలి. ప్లాట్‌ఫారమ్‌లో నిష్క్రియాత్మకంగా ఉన్న ఉద్యోగులను గుర్తించి, వారితో వెంటనే కోర్సులు పూర్తి చేయించేలా విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిపాలనా నైపుణ్యాలు, ప్రజా సేవల్లో పారదర్శకత పెంచేందుకు ఈ డిజిటల్ శిక్షణా కోర్సులు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్ కుమార్,జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదమరిస్తే అంతే సంగతులు..!

మొదటిపేజీ తరువాయి... వ్యక్తం చేస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు... చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పల్లెదారులపై ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడండి

రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతనిత్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గంలో పల్లెదారుల అధ్వానంగా మారాయి వాటిపై కాస్త శ్రద్ధ వహించి రహదారులు బాగు చేయాలని తుమ్మల, మల్లేనిపల్లి, సుబ్బారావు పేట, అప్రా చెరువు, సంగాల తిప్పేపల్లి, జ్వాలాపురం ఆయా గ్రామాల ప్రజలు మంత్రివర్యులు కోరుతున్నారు. ఈ దారిలో ద్విచక్ర వాహనంపై రావాలన్నా వళ్ళు గుళ్ళు అవుతుందని వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డుపై అక్కడక్కడ తొలగిన వాటినైనా మరమ్మతులు చేయించి లోతుగా పడిన గుంతలపై మట్టి వేయించాలని ఆయా గ్రామ ప్రజలు విన్నవిస్తున్నారు.

పత్తి రైతులపై ఎల్‌నినో ప్రభావం

మొదటిపేజీ తరువాయి... రైతులు వాటిని చూడలేకపోతున్నారు. యాడికి మండలంలోని వి కొట్టాలపల్లి గ్రామంలో పలువురు రైతులు తమ భూమిలో సరిగా మొలకెత్తని పత్తి పంటను ట్రాక్టర్ల తో తీసివేయడం కనిపించింది. విత్తనాల కోసం, ఎరువుల కోసం, ట్రాక్టర్ల బాడుగల కోసం ఎంతో ఖర్చు చేశామని , ఈ ఏడాది వర్షం రాకపోవడం వల్ల ఎంతో నష్టపోయామని, ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని వి. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రైతులు కొమ్మ ప్రసాద్ రెడ్డి, ఎన్ . రామాంజనేయులు, ఆర్ అమరేశ్వర్ రెడ్డి, పేరము కేశవరెడ్డి, ఆర్ .రమేష్ రెడ్డి, పి.మహేష్ రెడ్డి,ఆర్. ఆదినారాయణ రెడ్డి, సావిత్రి తదితర రైతులు కోరుతున్నారు. సబ్సిడీ ధరలతో ప్రత్యామ్నాయ విత్తనాలను కూడా అందించే విషయాన్ని పరిశీలించాలని వారు కోరుతున్నారు.